మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రంగారెడ్డి | శనివారం | 18-10-2025 | సంపుటి : 14 | సంచిక :132 | పేజీలు :8 | వెల : 3 రూ |
| RangaReddy | Saturday | 18-10-2025 | Volume :14 | Issue:132 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066





# బీసీ రిజర్వేషన్ల పై తెలంగాణ బంద్

**ఖమ్మం, హైదరాబాద్, అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్)** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు భట్టి. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టకపోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా రేపు బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

సింగరేణి కార్మికుల బోనస్‌పై

కాగా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు. సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పత్తి ఉత్పత్తిలో తెలంగాణ

# దేశంలోనే టాప్



**హైదరాబాద్, అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్)** కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. క్వింటాల్ పత్తి రూ.8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ప్లాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ప్లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ప్లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ప్లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయని.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## భారత్ వెనక్కి చూసే

# ప్రసక్తి లేదు



**న్యూఢిల్లీ: అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్)** కాంగ్రెస్ హయాంలో కుప్పతెప్పలుగా నిరర్ధక ఆస్తులు పేరుకుపోయేవని, బ్యాంకులకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడే వారని, ప్రభుత్వ సబ్సిడీల నుంచి తప్పించుకునేందుకు రోజుకు 12 గంటలపాటు పెట్రోల్ బంక్‌లు కూడా మూసుండేవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో శుక్రవారం నాడు జరిగిన సదస్సులో 'అన్‌స్టాపుబుల్ ఇండియా' అనే థీమ్‌పై ప్రధాని మాట్లాడారు. ఈ సదస్సులో శ్రీలంక ప్రధానమంత్రి హరిణి అమరసూర్య, యూకే మాజీ ప్రధానమంత్రి రిషి సునాక్, ఆస్ట్రేలియా మాజీ ప్రధాని టోనీ అబాట్ సహా పలువురు ప్రస్తుత, మాజీ ప్రపంచ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, గతంలో ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన నిరర్ధక ఆస్తుల పరిస్థితిని అదుపు చేసేందుకు తాము కార్యచరణను చేపట్టామని, బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు తెచ్చామని

2 లో

# హరీశ్‌రావు షాకింగ్ కామెంట్స్

**హైదరాబాద్, అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్)** రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. ఇవాళ (శుక్రవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు మాజీ మంత్రి హరీశ్‌రావు.

కేంద్ర ప్రభుత్వం స్పందించాలి..

వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్య మంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే



పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగుతుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు.

**రేవంత్ కేబినెట్ ఆరడజను వర్గాలు..** కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి హయాంలోని 23 నెలల్లో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుతారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందం గా.. కాంగ్రెస్ నేతలు అందిన కాడికి దోచు కుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధుల వాటాలు సాధించామని ఉద్ఘాటించారు మాజీ మంత్రి హరీశ్‌రావు.

**అవినీతి వాటాల కోసం కొట్లాట..** రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. హ్యామ్ మోడల్‌పై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని హెచ్చరించారు. హ్యామ్ మోడల్ బోగస్ అని.. కమీషన్లు దండుకోవటానికే ఈ మోడల్ తీసుకువస్తున్నారని ఆరోపించారు. దీపావళికైనా హామీలు అమలు చేస్తారని ఎదురు చూసిన ప్రజలకు మళ్లీ నిరాశే ఎదురైందని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీసీ బంద్‌కు కవిత మద్దతు




**హైదరాబాద్, అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్)** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో రేపు (అక్టోబర్ 18)వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించ నున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.



# పేదలకు మెరుగైన విద్య అందించాలి..

**హైదరాబాద్, అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్)** పేదలకు మెరుగైన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకి సీఎం దిశానిర్దేశం చేశారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారులు

2 లో

# భారత్ వెనక్కి చూసే ప్రసక్తి లేదు

చెప్పారు. డిజిటల్ లావాదేవీల్లో ఇండియాను ఆర్థికంగా అత్యంత సమ్మిళిత దేశాల్లో ఒకటిగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాల్లో ఒకటని వివరించారు.

'ఒకప్పుడు పేద ప్రజలు బ్యాంకులకు వెళ్లాలంటేనే భయపడేవారు. మేము బాధ్యతలు తీసుకునేంత వరకూ దేశ జనాభాలో సగం మందికి బ్యాంకు అకౌంట్లు కూడా లేవు. బ్యాంకింక్ వ్యవస్థను మేము ప్రజాస్వామ్యీకరించాం. మిషన్ మోడ్‌లో 50 కోట్లకు పైగా జన్ ధన్ అకౌంట్లను తెరిపించాం' అని అన్నారు.

ఇది పండుగల సీజన్ అని ప్రధాని మోదీ పేర్కొంటూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి తరుణంలో 'అన్‌స్టాపబుల్ భారత్' పేరుతో ప్రపంచ సదస్సు ఏర్పాటు చేయడం సందర్భానికి తగినట్టుగా ఉందని, ఇండియా ఎక్కడా ఆగకుండా ముందుకు సాగే మూడ్‌లోనే ఉందని చెప్పారు. గత 11 ఏళ్లుగా ఇండియా ఎన్నో అవరోధాలు అధిగమించి ముందుకు వెళ్లిందని, ప్రపంచంలోని ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి నిలిచిందని చెప్పారు. ఇప్పుడు భారత్ సైలెంట్‌గా ఉండబోవడం లేదని, సర్జికల్ దాడులు, ఎయిర్‌స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబు ఇస్తోందని చెప్పారు. కొవిడ్ సమయంలో ఇండియా ఎలా గట్టెక్కుతుందని అంతా అనుకున్న దశలో ఆ ఆలోచన తప్పని రుజువు చేశామని చెప్పారు. సవాళ్లను ఎదుర్కొని, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలబడ్డామని అన్నారు. గత మూడేళ్లలో దేశ ఆర్థిక వృద్ధి యావరేజ్‌గా 7.8 శాతం ఉందని, రెండ్రోజుల క్రితమే ఎగుమతులు 7 శాతం పెరిగినట్టు మన ఎగుమతుల గణాంకాలకు బయటకు వచ్చాయని చెప్పారు. భారత్ వృద్ధి పెరుగుతోందని ఐఎంఎఫ్ ప్రశంసించిదని, మరుసటి రోజు గూగుల్ భారీ పెట్టుబడుల ప్రకటన చేసిందని తెలిపారు. ఇంధనం, సెమీ కంటెక్టర్ల రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నారని చెప్పారు. యూకే ప్రధాని స్టార్మర్ అతిపెద్ద ప్రతినిధి బృందంతో ఇండియాకు వచ్చారని, ఇండియాలో అవకాశాలను ప్రపంచం గుర్తించిందని, బాధ్యత గల భాగస్వామిగా ప్రపంచం భారత్‌ను చూస్తోందని చెప్పారు.

# :పేదలకు మెరుగైన విద్య అందించాలి..

కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్టా రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకి పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. తొలి దశలో అవుటర్ రింగురోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టి సారించాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని సూచించారు. ప్లే గ్రౌండ్, అవసరమైన తరగతి గదులతోపాటు మంచి వాతావరణం ఉండేలా చూడాలని ఆదేశించారు. ఇందుకు విద్యాశాఖ పరిధిలో ఉన్న స్థలాలను గుర్తించాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి. సరైన సౌకర్యాలు లేని పాఠశాలలను దగ్గరలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలానికి తరలించాలని ఆదేశించారు. నర్సరీ నుంచి నాల్గోతరగతి వరకు నూతన స్కూల్స్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని సూచించారు. అక్కడ కార్పొరేట్ స్కూల్ స్థాయిలో అన్ని వసతులతో విద్యను అందించే ఏర్పాటు చేయాలని ఆజ్ఞాపించారు. విద్యార్థులకు పాలు, బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. 2026 జూన్‌లో అకడమిక్ ఇయర్ నుంచి ప్రణాళికలు అమలు జరిగేలా యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ మాట్లాడుతూ... సీసీ రోడ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పాదచారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, క్రాంతి కిరణ్, నాగరాజు, నర్సింగ్ రావు, మోహన్ రెడ్డి స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బీసీ బంద్ ను జయప్రదం చేయాలి పిలుపునిచ్చిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ ఈరోజు 18న బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి జేఏసీఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 9ని సుప్రీంకోర్టు, హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని, అభివృద్ధి నిరోధకమని, వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం ఆగదని అన్నారు. విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, బస్సులు రవాణా వ్యవస్థ స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు.

# మజీద్ బండలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పాదయాత్ర చేపడుతున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ కేఎంఆర్ ఎస్టేట్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుందని ,ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్డుపై ప్రవహిస్తుందని , డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేయాలని, మంచి నీటి వ్యవస్థను మెరుగు పరచాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, మ్యాన్ హెూల్ నుండి మ్యాన్ హెూల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. అవసరమున్న చోట మ్యాన్ హెూల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని



అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భర్తను చీరతో ఉరివేసి చంపిన భార్య రిమాండ్

## : కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి



**ధర్మసాగర్/ అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్ )**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో ఒక విషాద ఘటన గురువారం చోటు చేసుకుంది. కుటుంబ కలహాలు హత్యకు దారితీశాయి. భర్తను చీరతో ఉరివేసి చంపిన భార్యను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

పోలీసుల వివరాల ప్రకారం ు పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన రాజారపు అశోక్ (35), భార్య యాదలక్ష్మి (30) దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో తాజాగా జరిగిన వాగ్వాదంలో ఆవేశానికి లోనైన యాదలక్ష్మి, తన భర్తను చీరతో ఉరివేసి చంపినట్లు విచారణలో వెల్లడైంది.

సమాచారం అందుకున్న ధర్మసాగర్ పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. నిందితురాలు యాదలక్ష్మిని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. దంపతులకు నలుగురు చిన్న పిల్లలు ఉండగా, ప్రస్తుతం వారిని అధికారులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యుసీ)కి అప్పగించారు. చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోవడంతో గ్రామంలో వాతావరణం విషాదంగా మారింది.

ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ,"భార్యాభర్తల మధ్య విభేదాలు రావడం సహజం. కానీ వాటిని పెద్దల సలహాతో, చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి. ఆవేశం, హింస సమస్యలకు పరిష్కారం కాదు. ఇలాంటి సంఘటనలు కుటుంబాలను చిద్రము చేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులు నిరాధారులవుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ క్షణిక ఆవేశానికి లోనుకాకుండా మానవతా దృష్టితో ఆలోచించాలి" అని హెచ్చరించారు. చిన్నారులను సురక్షితంగా ఉంచి, భవిష్యత్తు కోసం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చందానగర్ లో బిసి జేఏసీ ఆందోళన

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** తెలంగాణలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శేరిలింగంపల్లి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చందానగర్ లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్న వ్యతిరేక శక్తులకు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రాన్ని జేఏసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కో చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ ఉప్పరి శేఖర్ సగర, జేఏసీ నాయకులు తుడి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ లు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేవలం బిసి లకు మాత్రమే లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 18 వ తేదీన బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తలపెట్టిన తెలంగాణ బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కె సాయన్న ముదిరాజ్, జేఏసీ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర సలహాదారులు కెపి రామ్ సగర, బిసి యువజన సంఘం అధ్యక్షుడు కుమార్




యాదవ్, జేఏసీ నాయకులు రవీందర్ గౌడ్, చెన్నం రాజు ముదిరాజ్, అడ్వకేట్ రమేష్ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛపై రాజకీయ కక్ష్యసాధింపు చర్యలు తగవు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** ప్రజాస్వామ్య మనుగడ కోసం నిత్యం పాటుపడే పత్రికా స్వేచ్ఛపై పాలక వర్గాల రాజకీయ కక్ష్యసాధింపుల చర్యలు తగవని ప్రతిపక్షాల మండల నేతలు సింగారపు రమేష్, బిల్లా తిరుపతిరెడ్డి, తీగల దయాకర్, పడమటింటిన నర్సింహ్మా విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జనగామ%-%సూర్యాపేట రహదారి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సాక్షి దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసుల బనాయించే చర్యలను నిరసిస్తూ ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి బేషరతుగా సత్వరమే కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పత్రిక ఆవిర్బావం నుంచి నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన నిలుస్తూ తెలంగాణ సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సాక్షి దినపత్రిక నేటికి అన్ని వర్గాల ప్రజా సమస్యల సాధన కోసం బాసటగా నిలుస్తుందన్నారు. సాక్షి దిన పత్రికపై ఏపీ సీఎం చంద్రబాబు కుట్ర కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఈటూరి విజయ్‌కుమార్, నల్ల లక్ష్మీపతి, ఊడుగు సందీప్‌కుమార్, పత్తేపురం శేఖర్, సారయ్య, సోమేష్, గోవర్ధన్, బీఆర్ఎస్ వర్కింగ్ మండల ప్రెసిడెంటు రామ్‌సింగ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ్మా, బీఆర్ఎస్, సీపీఎం మండల నాయకులు గండిపెల్లి యాకయ్య. పైండ్ల రవి, పయ్యావుల బిక్షపతి, రాములు, సుంకరబోయిన యాదగిరి, రాజన్న, మోర్‌సింగ్, నల్ల శ్రీను, చింతకింది నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ నాయక్ ని శాలువాతో సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్,)**తెలంగాణ రాష్ట్రంలో గత 30 సంవత్సరాలు గా గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికలలో సెక్షన్:- 31 మే 1995 ద్వార..ఇద్దరికీ మంచి పిల్లలు కలిగిన తల్లిదండ్రులకు ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదు కనుక అట్టి జీవోను రాష్ట్ర ప్రభుత్వం తొలగించాలనే సద్దుదేశంతో గత ఏడు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రభుత్వము పై ప్రతి పక్ష పార్టీల పై రాష్ట్ర జేఏసీ నీ ఏర్పాటు చేసి ఒత్తిడి తెచ్చి నిన్న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో సెక్షన్ 21/3 . చట్టం 1995 నిబంధన. రద్దుకై నిరంతరం కృషిచేసిన రాష్ట్ర జాయింట్ ఆక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ మహెూద్యమకారుడు రాష్ట్ర గిరిజన కో- పరేటివ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గౌరవ ధరావత్ అభిమాన్ గాంధీ నాయక్ నీహైద్రాబాద్ జూబ్లీ హిల్స్ లో శాలువాతో సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, పుస్కూరి శ్రీనివాస్ రావు ,బొబ్బల అశోక్ రెడ్డి,బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి. సీనియర్ నాయకులు కోతి ప్రవీణ్ కుమార్ గౌడ్ బి.రత్నాకర్ రెడ్డి ధరావతు రాంసింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# మా పట్టా భూమిని లాక్కోవద్దంటూ మహిళ రైతుల నిరసన





**తిరుమలగిరి,అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** మాకు పట్టా కలిగిన భూములు తీసుకోవద్దని ప్రభుత్వం పట్టా చేసిందని, పట్టా పాస్ బుక్ కూడా కలిగి ఉన్నామని బాధిత రైతులు పోలీస్ వాహనాన్ని అడ్డగించిన సంఘటన మండలంలోని తొండ గ్రామంలో శుక్రవారం జరిగింది. తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించడానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు వస్తుండడంతో మా భూమిని లాక్కొని స్కూల్ కట్ట వద్దంటూ రైతులు ఆందోళనకు దిగారు. తొండ గ్రామానికి చెందిన రైతులు సర్వే నెంబర్ 98 లో చిత్తలూరు స్వామి, సురేష్, యాదగిరి లకు ఒక్కొక్కరికి 27 గుంటల చొప్పున, సోమయ్య కు రెండు ఎకరాలు, పోరెల్ల పెంటయ్య ఒక ఎకరం భూమిని ప్రభుత్వం పట్టా చేసి పాసుబుక్కు ఇచ్చారు. వాళ్లు సేద్యం చేసుకొని ఉన్నారు. ఇదే సర్వే నెంబర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మిండానికి అధికారులు ఏర్పాటు చేశారు. మాకు పట్టాగలిగిన భూమిని వదిలి మిగిలిన భూమిలో స్కూలు కట్టుకోవాలని రైతులు పెట్రోల్ బాటిల్లతో ఆందోళన చేశారు. చిత్తలూరు సుజాత అనే మహిళ పెట్రోల్ పోసుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు ఆందోళన రైతులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. బాధితులు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం మా భూములకు పట్టాలు ఇస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో మాకు పట్టాలు ఇచ్చారని, రైతుబంధు కూడా వస్తుందని తెలిపారు. అలాంటి భూములు స్కూలు నిర్మిస్తామని లాక్కోవడం ఏమిటని ప్రశ్నించారు. మా భూములు గుంజుకొని మాకు అన్యాయం చేయవద్దని కోరారు.

# నేటి బంద్ ను విజయ వంతం చేయాలి



**తిరుమలగిరి అక్టోబర్ 17 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్ లో బీసీ కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బిసి కుల సంఘ నాయకులు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను గవర్నర్కు పంపిస్తే, ఆ బిల్లులను గవర్నర్ కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లుల మీద ఎటువంటి స్పందన లేకుండా, ఆ బిల్లులను నిర్లక్ష్యంగా చూడడం వల్ల బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందలేకపోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వనికి బీసీల మీద ప్రేమ ఉంటే ఖచ్చితంగా బిల్లులను పరిశీలించి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 ని తీసుకొస్తే ఆ జీవోను రద్దు చేయాలని రెడ్డి జాగృతికి చెందిన నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయడంతో హైకోర్టు ఎన్నికల పై నాలుగు వారాలు స్టే విధించడం జరిగిందన్నారు. తక్షణమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని న్యాయపరమైన రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించి బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీలను అన్ని రంగాలలో అవకాశాలు దక్కే విధంగా చూడాలని కోరారు. ఈ బంద్ కు ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాజీ ఎంపీపీలు కొత్తగట్టు మల్లయ్య, కొమ్మినేని సతీష్ కుమార్, తన్నీరు రామ్ ప్రభు, బత్తుల శ్రీనివాస్ గిలకత్తుల రాము గౌడ్, ఏమోజు రవీందర్,కందుకూరి ప్రవీణ్, తుమ్మ చంద్రమౌళి, వై దీన దయాల్, చేను శ్రీనివాస్, ఏమొజు మధుచారి, పసునూరి శ్రీనివాస్,అడ్డబొట్టు చారి, కష్టమా చారి, చింతకింది సోమనారాయణ, వంగరి బ్రహ్మం, ముద్దంగుల యాదగిరి, బర్ల సోమేష్, పులిమామిడి సోమన్న, పులిమామిడి బిక్షం, పులిమామిడి వెంకన్న, దుస్స రామ్మూర్తి, సోమ నరసయ్య, గాదరబోయిన లింగయ్య యాదవ్, చింతకాయల సుధాకర్, శీలం ఉపేందర్ గౌడ్, సోమయాచారి, బిక్షమాచారి, వైట్ల మురళి, బాలకృష్ణ, రూపాని వెంకన్న, గూడూరు వెంకన్న, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.

**తిరుమలగిరి అక్టోబర్ 18 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొండ గ్రామంలో 200 కోట్లతో ఇంటి గ్రేటర్ స్కూల్ ను మంజూరు చేయించాన ని చెప్పారు గత కొంతకాలంగా ఏ ప్రభుత్వం ఏ పాలకవర్గాలు చేయు విధంగా తాను తిరుమలగిరి మండల అభివృద్ధికి నిరంతర కురిచేస్తున్నాన్నని చెప్పారు తెలంగాణ ఉద్యమ పి సమయంలో తనకు తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలు పూర్తిగా సహకారం అందించారని తాను గడపగడప పల్లె పల్లెకు తిరిగి తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంత ప్రజలను మమేకం చేసి ఉద్యమం నిర్వహించాన నీ చెప్పారు గత గత రెండు పర్యాయాలు ఈ రాష్ట్రాన్ని ప్రాంతాలు ఏలిన బిఆర్ఎస్ నాయకుల ను ప్రజలు ఓటు ద్వారా తరిమికొట్టారని అన్నారు తాను తెలంగాణ ఉద్యమంలో చేసిన కృషి ఫలితంగానే ఎన్నికల్లో పోటీ చేయగానే ప్రజలందరూ తనపై అభిమానంతోని 50 వేల పై చిలుకు ఓట్లతో తనను గెలిపించారని ఆయన చెప్పారు ఈ ప్రాంత ప్రజలను ఏనాడు మర్చిపోనని అన్నారు బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టిన తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు అత్యధికంగా నిధులను మంజూరు చేయించి నియోజక వర్గాన్ని ముందుకు తీసుకుపోతున్నాననీ అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు తో పాటు ప్రాంత అభివృద్ధితో పాటు పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు ఉచిత విద్యుత్తు రైతు రుణమాఫీ సన్నబియ్యం సబ్సిడీ గ్యాస్ తోపాటు



నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని ఆయన అన్నారు ఈరోజు దేశంలో ఎక్కడ ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు సన్నబియాని పంపిణీ చేస్తున్నా మణిచెప్పారు, 1800 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు అలాగే అడ్డగూడూరు ప్రాంతంలో పారిశ్రామిక కారిడారును ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు

# తెలంగాణ ఆరోగ్య శాఖ - జివికె ఈఎంఆర్ఐ సంయుక్త ఆధ్వర్యంలో సీపీఆర్ అవగాహన కార్యక్రమం






**హైదరాబాద్ అక్టోబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జివికె ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్) అవగాహన కార్యక్రమం డీఎంఈ బిల్డింగ్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. అందులో 40 మంది పాల్గొనేవారు సీపీఆర్ పద్ధతులపై ప్రాయోగిక శిక్షణ పొందారు. మానికిన్ల సాయంతో ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే విధానాలను వారికి చూపించారు. ఈ కార్యక్రమం ద్వారా అత్యవసర వైద్య సేవలపై అవగాహన పెంపొందించడం, గుండె సంబంధిత అత్యవసర సమయాల్లో తక్షణ స్పందన ఇవ్వగల నైపుణ్యాలను సిబ్బందికి అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.కార్యక్రమంలో ప్రముఖులు:డా. కరుణశ్రీ %-% జేడీ, ఎన్‌సీడీ ప్రోగ్రాం,బి. సుధాకర్ %-% స్టేట్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్, జివికె ఈఎంఆర్ఐ,బ్రహ్మానందరావు %-% కన్సల్టెంట్, పీఎన్‌పీపీ ఎన్‌ఎచ్‌ఎమ్,డా. పృథ్వి %-% స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్‌సీడీ,భూమా నాగేందర్ %-% ప్రోగ్రామ్ మేనేజర్,నవీన్ కుమార్ %-% ఈఎంఈ లు పాల్గొన్నారు. ప్రముఖులు జివికె ఈఎంఆర్ఐ సంస్థను ప్రశంసిస్తూ, సిబ్బందిలో అత్యవసర వైద్య పరిజ్ఞానాన్ని పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

# బీసీల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి.

## పిలుపునిచ్చిన మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మండల బిసి సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందని
బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో చైతన్యం కోసం కృషి చేస్తోంది.
మన ప్రియ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు
కామారెడ్డి సభ తీర్మానం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లురాష్ట్ర క్యాబినెట్‌లో ఆమోదం పొందింది.
అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి లేక
ఈ చారిత్రక బిల్లును ఆమోదించకుండా అడ్డుపడుతోంది.అందువల్లతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు
బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలన్న డిమాండ్ ను బలంగా వినిపిద్దాం!
తెలంగాణ బీసీ సోదర సోదరీమణులు,
మరియు కాంగ్రెస్ కార్యకర్తలందరూ
ఈ బంద్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రిజర్వేషన్ ఎవరిచ్చే బిక్ష కాదు.. ఇది మా హక్కు ఈరోజు బీసీ బంద్ ను జయప్రదం చేయండి




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర జాక్ అధికారి ప్రతినిధి గొడుగు మల్లికార్జున్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ ను విజయవంతం చేయాలని వ్యాపార సంఘాలు విద్యాసంస్థల యజమాన్యాలు బంద్ కు సహకరించాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రావాల్సిన రిజర్వేషన్ కోసం బీసీ జేఏసీ పిలుపు మేరకు జయప్రదం చేయాలని అన్నారు. వివిధ పార్టీలు సంఘాల ఏకమై ప్రతి ఒకరు బీసీ బంద్ కు సహకరించాలని తెలిపారు.

# బీసి బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం -ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు (బీసీ) చెందిన ప్రజలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు నిర్ణయానికి బి ఆర్ ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, బిసి సంఘాల ఐక్య వేదిక(జేఏసి) బంద్ పిలుపుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు ఆయన తెలంగాణలో శనివారం అనగా 18 అక్టోబర్ 2025 నాడు నిర్వహించే బంద్ కు మద్దతు తెలుపుతూ కూకట్ పల్లి ప్రాంతంలోని ప్రజలు కూడా మద్దతు తెలుపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ అభ్యున్నతికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో అనేక కార్యక్రమాలు చేపట్టిందని, సంక్షేమ పథకాలు కూడా అందించిందని గుర్తు చేశారు. వెనుకబాటుకు గురైన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తో పాటు అన్ని వర్గాలకు చెందిన వారు కృషి చేయాలని కోరారు. రిజర్వేషన్ల కల్పన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దశ దిశా లేని తొందరపాటు నిర్ణయాలు తీసుకొని ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని పార్టీలతో అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం వద్దకు వెళ్లి రిజర్వేషన్లను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పై సమిష్టిగా ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బిఆర్ ఎస్ శ్రేణులు శనివారం నిర్వహించే బంద్ కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## బీసీ సంఘాల జేఏసీ బంద్ కు జనసేన పార్టీ పూర్తి మద్దతు-ముమ్మారెడ్డి ప్రేమకుమార్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు శనివారం 18వ తారీకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమం కూకట్ పల్లి , శేలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో రాష్ట్ర సభ్యులు జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ కార్యక్రమానికి జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమకుమార్ నియోజకవర్గ జనసేన కార్యకర్తలు బంద్ లో పాల్గొని బీసీ సంఘాల కి మద్దతు ఇవ్వాలని సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో ఇప్ప రాకేష్, కెవి శివరాం , జనసేన నాయకులు కొల్ల శంకర్, వేముల మహేష్, కలిగినీడీ ప్రసాద్ , పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని మద్దతు తెలుపడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి


### – ఉప్పల్ బిసి జేఏసీ యాక్షన్ కమిటీ ప్రతినిధులు




**ఉప్పల్, అక్టోబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** బీ.సీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ స్థానాల్లో 42% రిజర్వేషన్ చట్టబద్ధంగా సాధించుకోవటానికై బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని ఉప్పల్ బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు నెర్ధం భాస్కర్ గౌడ్, దేవసాని బాలచందర్, గడ్డం సాయికిరణ్ తదితరులు పిలుపునిచ్చారు. ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర సాధనకై ఏ రకంగా ఉద్యమ రీతిలో సబ్బన్న వర్గాలు కదిలినారో అదే విధంగా రేపు జరగబోయేటువంటి తెలంగాణ బంద్ లో బిసి వర్గాలు పాల్గొనాల్సిందిగా కోరారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గ సంస్థలు, ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు స్వచ్ఛందంగా ఈ బందులో పాల్గొంటున్నట్లు తెలిపాయి. ఉప్పల్ , చిల్కానగర్, రామంతపూర్ , మల్లాపూర్ తదితర ప్రాంతాల్లో బి.సి జేఏసీ కమిటీలు నేటి బందును విజయవంతం చేయుట కోసం పర్యటిస్తున్నారు. బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు జె.ఏ.సి సూచనలు పాటించవలసిందిగా కోరుచున్నాము. ఆయా ప్రాంతాల్లో ఉదయం 9 గంటల వరకే జేఏసీ కార్యకర్తలంతా సంపూర్ణంగా బంధు నిర్వహించుటకు కదలాలని , వ్యాపార సంస్థలు, పాఠశాలలు, ప్రజా రవాణా సంస్థలను శాంతియుతంగా బంద్ నిర్వహించి, ప్లకార్డ్స్, బ్యానర్లతో ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు ప్రదర్శనగా బైక్ ర్యాలీ నిర్వహించి, ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద జన సమీకరణ చేసుకోవాలని కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిలుకనగర్ జేఏసీ నాయకులు పుప్పాల వెంకటేశ్వర్లు, రామరాజు యాదవ్, బోడ విద్యాసాగర్, పలుగుల యాదగిరి, శామీర్పేట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు తలపెట్టిన బీసీ రిజర్వేషన్ల బంద్ ను విజయవంతం చేయండి:కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పరమేశ్వర్ రెడ్డి పిలుపు

**ఉప్పల్, అక్టోబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సిఎం రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ లు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఇదే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయించి హై కోర్టు, సుప్రీంకోర్టు వరకు కొట్లాడుతున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షాన నిలబడి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తుందని హైకోర్టు ఆదేశాల వల్లే నిలిచిపోయిన విషయాన్ని బీసీ వర్గాలకు తెలుసని ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతాన్ని అమలు చేసి తీరుతుందని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర క్యాబినెట్ సరియైన నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఇదే డిమాండ్ పై నేడు జరగబోయే రాష్ట్ర బంద్ లో ఉప్పల్ నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల పరిధిలో అధ్యక్షుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పనులను పర్యవేక్షించిన దొడ్ల వెంకటేష్ గౌడ్





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పిజెఆర్ నగర్ లో మూడు కోట్ల పద్దెనిమిది లక్షల రూపాయల అంచనావ్యయంతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులను మరియు కాంపౌండ్ వాల్ (ప్రహరీ గోడ) నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిజెఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులను మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను నాణ్యతప్రమానాలతో చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. ప్రహరీ గోడ నిర్మాణం కోసం తవ్వకాలు జరుగుతున్న సమయంలో పగిలిన మంజీరా వాటర్ పైప్ లైన్ ను వెంటనే మరమ్మత్తు చేసి త్రాగు నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని జల మండలి అధికారులకు తెలియచేసారు. పిజెఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, జి. రవి, సిహెచ్. భాస్కర్, అగ్రవాసు, బాలస్వామి, పి.మహేష్, ప్రభాకర్, చంద్రయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల జన్మదినోత్సవాలను జరిపిన బండి రమేష్







**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల జన్మదినోత్సవాలు శుక్రవారం నియోజకవర్గ కార్యాలయంలో ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నాయకుడు శివ చౌదరి,ఓబిసి సెల్ చైర్మన్ నరేష్ కుమార్, అడ్వకేట్ రఘుపతిరెడ్డి సోను పుట్టినరోజు సందర్భంగా రమేష్ వారికి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.అనంతరం శివ చౌదరి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ నాయకులు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలని వారు సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. తద్వారా ప్రజల్లో గుర్తింపు లభించి మంచి నాయకుడిగా ఎదిగేందుకు అవకాశాలు లభిస్తాయన్నారు.

## రామంతాపూర్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో హోమియోపతి ఎక్స్ పో-2025 ప్రారంభం







**ఉప్పల్, అక్టోబర్ 17( నమస్తే హైదరాబాద్):** ఎన్నో దీర్ఘ కాలిక వ్యాధులు హోమియోపతి ద్వారా నయమవుతున్నాయని ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. లింగరాజు అన్నారు. హోమియోపతి వైద్యం లో తమ కళాశాలలో విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం హైదరాబాద్ రామంతాపూర్ లోని ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో భారత ప్రభుత్వం ఆయుష్ విభాగం సౌజన్యంతో రెండు రోజులపాటు నిర్వహించే హోమియోపతి ఎక్స్ పో-2025 ను ఆయన లాంచనంగా ప్రారంభించారు. పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హోమియోపతి విద్యను చదివితే ఎలాంటి ప్రయోజనం కలుగుతుందో, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ఎక్స్ పో ద్వారా ప్రజలకు, విద్యార్థులకు వివరిస్తునట్లు చెప్పారు. హోమియోపతి అంటే చక్కర గోలీలు అన్న అపోహ ప్రజల్లో తొలగించేలా ప్రయత్నిస్తున్నామని ప్రిన్సిపాల్ చెప్పారు. అందిస్తున్న వైద్యం చూసిన ప్రజలు కూడా ఎన్నో వ్యాధుల నుంచి బయటపడుతున్నారని చెప్పారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇన్ హౌస్ మొక్కల ద్వారా ఏ వ్యాధికి ఏ మందులు వాడాలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.అనంతరం ఆయన ఎక్స్పోలో ఏర్పాటు చేసిన అనాటమీ పాత లాడ్జి ఫోరెన్సిక్ గైనిక్ ప్రదర్శనను వివిధ పాఠశాల విద్యార్థులతో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మణిలాల్, ఐ ఐ హెచ్ పి తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ జి. చంద్ర శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి, డాక్టర్ రజని చందర్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీకాంత్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పార్ధసారధి తదితరులు హాజరయ్యారు.

## జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం.. ఉప్పల్ లో సమావేశం నేడు : పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీల నియామకం ప్రక్రియ చేపట్టింది.

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్సీ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షుల నియామకాలు జరుగుతున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ నియోజకవర్గంలోని పార్టీ నాయకుల అభిప్రాయాలను సైతం స్వీకరించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ నెల 18వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు ఉప్పల్ భగయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ కన్వెన్షన్ హాల్లో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఈ సమావేశానికి ఏఐసీసీ అబ్సర్వర్ గా డాక్టర్ అంజలి నింబాల్కర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సుప్రీంకోర్టు సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తి పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి






**నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్):** సిజెఐ పై జరిగిన దాడికీ నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడిగంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల మండల ఇన్చార్జ్ శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు.

ఈరోజు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %వీ్రూ% మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయి గారి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు.

సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి గారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురహంకారంతో దాడులకు తెగపడ్డారని అన్నారు

దేవుడి విషయమే కాబట్టి మరి అన్నారుఅప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి గారి మీద దాడి ఎందుకు చేశారో సమాజంలో ఉన్న దళితులందరూ మరియు మేధావులందరూ గమనిస్తున్నారని తెలిపారు.దళితుల మీద

ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు

అనంతరం సుప్రీంకోర్టులో సీజేఐ గారి మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గారికి ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ,ఎంఎస్పీ మండల అధ్యక్షులు ఎండి షేమిశోద్దిను, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ తాటికాయ లా అశోక్ మాదిగ,తాటికాయల శంకర్ మాదిగ,గంగారపు చేరాలు మాదిగ,ఇమ్మడి ప్రమోద్, సోంపల్లి పవన్,బొడ్డు బక్కన్న,కళ్యాణ్, కొట్టే శ్రీనివాస్,పోలవరం బాబు, హరీష్, మేకల బన్నీ, బొక్క సుదీప్, కనుకం అక్షయ్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి లో ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ చేరికలు

## – జాగృతి ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి గోపు సదానంద్ ఆధ్వర్యంలో





**ఉప్పల్, అక్టోబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ యువ నాయకుడు శ్రామన్ దేవ్ తన అనుచరులతో కలిసి ఉప్పల్ నుండి ర్యాలీగా బయలుదేరి బంజారాహిల్స్ లోని జాగృతి రాష్ట్ర కార్యాలయం లో జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో శుక్రవారం జాగృతి లో చేరారు.యువత ఆశయాలకు అనుగుణంగా కవిత చేస్తున్న పోరాటాలు, సామాజిక తెలంగాణ సాధనలో ఆమె చేస్తున్న కృషికి ఆకర్షితుడై, జాగృతి ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గోపు సదానంద్ సమక్షంలో చేరిక జరిగింది.ఈ సందర్భంగా శ్రామన్ దేవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జాగృతి నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటానని, స్థానిక సమస్యలపై పోరాడతానని తెలిపారు.అలాగే బీసీ బిల్లు సాధన కోసం కవిత తీసుకున్న నిర్ణయానికి అంకితభావంతో కట్టుబడి ఉంటానని తెలిపారు. ఉప్పు సదానంద్ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది యువత జాగృతిలో చేరారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**ఉప్పల్, అక్టోబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులతో బొడ్రాయి వెనకాల గల్లి నీలో సుమారు 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు.

అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి. ఈ. వినీల్ గౌడ్,ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,మాస శేఖర్,చేర్యాల శ్రీనివాస్,అశోక్ చారి,ఎండి షఫీ,సుందర్, బాలకృష్ణ గౌడ్, అందలమ్మ, నరసింహ చారి,శ్యామ్,బంటి, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, చోటే, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రేపు జరగబోయే బీసీ బందును జయప్రదం చేయాలని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలుపుతున్నారు



**నమస్తే హైదరాబాద్):**సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండలం కేంద్రంలోని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రేపు అనగా శనివారం రోజు 18 /10/ 2025 రోజున తెలంగాణ బీసీ జేఏసీ బందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షులు కోరినారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు అని మరియు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోసం అన్ని విధాలుగా పోరాడుతామని కొనియాడారు. రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. మరియు బీసీ బందుతో బిజెపి కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ బీసీ బందులో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ మరియు గ్రామ శాఖలు కార్యకర్తలు అదేవిధంగా బీసీలందరూ కూడా పాల్గొన్నారు.

# కాప్రా లో ఘనంగా రేగళ్ల సతీష్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

## ౹-పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 17 ( నమస్తే హైదరాబాద్):**తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ళ సతీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన తన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు , మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు లను కలిసి వారి ఆశీర్వాదం తీసుకొన్నారు. అనంతరం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కాప్రా సర్కిల్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్సరములుగా తన పుట్టినరోజు సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు బట్టలు ఇచ్చి భోజనాలు పెట్టి వారితో కలసి పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు అడిషనల్ డీసీపీ వెంకటరమణ , కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై సతీష్
మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి అన్ని పార్టీ నాయకులు అన్ని కాలనీ అధ్యక్ష కార్యదర్శులు , యువ సంఘాలు , నాయకులు పాల్గొని వారిని ఆశీర్వదించారు.



# కూతురు వివాహానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానించిన కాంగ్రెస్ నేత జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 17 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి కూతురు మేఘన రెడ్డి వివాహం ఈనెల 29వ తేదీ సాగర్ రోడ్ లోని బిఎంఆర్ కన్వెన్షన్ లో జరిగే వివాహానికి హాజరుకావాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను శుక్రవారం కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రిని జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి సాదరంగా ఆహ్వానించగా హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్ పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు కాంగ్రెస్ మద్దతు

## బీసీ బంద్ ను విజయవంతం చేయండి

## మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు



**నమస్తే హైదరాబాద్):** బీసీ సంఘాల పిలుపుమేరకు బి సి సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా రేపు అనగా అక్టోబర్ 18 శుక్రవారం జరగనున్న బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించిందని పాలకవీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.బీసీలకు సముచిత న్యాయం కల్పించాలనే ఉద్దేశంతో బీసీ సంఘాలు చేపట్టిన ఈ బంద్‌కి మా పూర్తి మద్దతు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సమస్యలపై దృష్టి సారించి, వారి హక్కులను పరిరక్షిస్తుందనీ, ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.అలాగే, మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఈ బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర...

## డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ఇన్ ఫ్రా పెంచుకోవాలి..

**నమస్తే హైదరాబాద్ :** సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు.ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రతిపాదనలు సిద్ధం చేయండి.డయల్ 1912 ప్రతిష్టాత్మకమైనది పరీక్షించేందుకు నేనే స్వయంగా ఫోన్ చేస్తా విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక యూనిఫామ్.ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ పని తీరుపై సమీక్షించిన డిప్యూటీ సీఎం.

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ..విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహా నోట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవి సబ్ స్టేషన్ లను మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 5 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామం తలపిస్తుందని, కొత్త పారిశ్రామిక పార్కులను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలని అన్నారు.

విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని, పొలం బాట కార్యక్రమం కింద ప్రతివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వరదల, వర్షాల సమయంలో నీటిలోనే వెళ్లి మన విద్యుత్ సిబ్బంది పనిచేసి రికార్డు సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారని అన్నారు.

ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బంది కృషి ఫలితాన్ని కొద్దిమంది తమ స్వార్థం కోసం చెడగొట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పని చేస్తూ విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని




అన్నారు.

గతంలో సంవత్సరాలుగా పదోన్నతులు, బదిలీలు జరగలేదని, మన ప్రజా ప్రభుత్వంలో పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా చేశామని అన్నారు.

తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

లైన్ మెన్ నుంచి సీఎండి వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు మన విద్యుత్ శాఖ సాధిస్తుందని అన్నారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. 1912 నెంబర్ ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం కావాలని అన్నారు. డయల్ 1912 కు తానే స్వయంగా ఫోన్ చేసి పరీక్షిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు.

గృహ వినియోగదారులకు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రావద్దని, వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ దరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

నీటి పారుదల మేజర్ కాల్వలు, భూముల వద్ద సోలార్ విద్యుత్ ప్యానల్స్, మీడియం ప్రాజెక్టుల వద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దేవాదాయ భూములలో కూడా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచడం వల్ల తక్కువ ధరకు సరఫరా చేయవచ్చని తెలిపారు.

పైలెట్ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామాలలో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయానికి కూడా ఆసక్తి గల వారికి సోలార్ విద్యుత్ పంపు సెట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.

గృహజ్యోతి లబ్ధిదారులకు జీరో బిల్లు అందిస్తూ ప్రభుత్వం నెలకు ఆ కుటుంబానికి ఎంత బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందో తెలియజేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుత గత సమ్మర్ లో మనకు ఎక్కడా ఇబ్బంది రాలేదని, రాబోయే వేసవి కాలం కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా సబ్ స్టేషన్ దెబ్బతింటే సత్వరమే ఇతర సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేలా వ్యవస్థ 90 శాతం పైగా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

ఎమర్జెన్సీ వాహనాలను అన్ని పరికరాలతో అందుబాటులో పెట్టుకున్నామని, వీటికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతివారం పొలంబాట నిర్వహించి లూజు వైర్ల సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద రెండు ఉమ్మడి జిల్లాలలో దాదాపు 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 వేల కోట్ల రూపాయలను డిస్కంలకు ప్రభుత్వం గృహ జ్యోతి క్రింద విడుదల చేస్తున్నదని అన్నారు. 54 కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఎదగాలనే విజన్ తో మనం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని, దీనిలో విద్యుత్ సంబంధిత ఇన్ ఫ్రా పెంచడం చాలా కీలకమని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డైరెక్టర్ లు వి. మోహన్ రావు, వి. తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్, సి. ప్రభాకర్, సిఈలు టి. సదర్ లాల్, కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, ఆర్ చరందాస్, ఉమ్మడి జిల్లా ఎస్.ఈ. లు, డి.ఈ. లు, ఏ.డీ.ఇ. లు, అధికారులు పాల్గొన్నారు.

# ఆశ్రమ గురుకుల పాఠశాల వార్కర్స్ , విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి..



**నమస్తే హైదరాబాద్ :** శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఆశ్రమ గురుకుల గిరిజన పాఠశాలలో కొన్ని రోజులుగా సమ్మెకు ఉన్న సాగుతుంది. ఈ విషయమై విద్యార్థినిలు ఆస్తులు ఉండడం జరుగుతుంది. గత కొన్ని రోజుల నుంచి కొనసాగడంతో ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కల్వకుర్తి పట్టణంలోని ఆశ్రమ

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ .**

**పేద విద్యార్థుల బాధలు రేవంత్ రెడ్డికి ,స్థానిక ఎమ్మెల్యేకు కనిపించడం లేదా:- తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

గిరిజన గురుకులాలను సందర్శించారు. ఈ సందర్భంగా అందులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు. భోజన వర్కర్లు సమ్మెలో ఉండడంతో వారి భోజన సదుపాయం చూసే నాథుడే లేక గత రెండు రోజులుగా భోజనం చేయకుండా వారి సమస్యను పరిష్కరించాలని,విద్యార్థులు ధర్నా చేస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక శాసనసభ సభ్యులకు విద్యార్థుల గోడును వినే సమయం లేదా సమస్యను తీర్చే సోయి ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించిన కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు. మండిపడ్డారు. హాస్టల్లో జరుగుతున్న వసతులను. ఏమేమి వసతులు మీకు ఇంకా అవసరం అనే విషయం క్లుప్తంగా అడిగి తెలుసుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఉప్పల వెంకటేష్. వెంటనే ఈ విషయంపై సంబంధిత అధికారులతో నాయకులతో మాట్లాడి మీకు అండగా మేము ఉంటాము అని విద్యార్థులకు వర్కర్స్ కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందు ను జయప్రదం చేయాలి

**సిపిఎం పట్టణ కార్యదర్శులు మల్లు, గౌతంరెడ్డి. భావండ్ల పాండు.**





**నమస్తే హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ విషయంలో బిజెపి అవలంబిస్తున్న ద్వంద వైఖరినీ నిరసిస్తూ శనివారం తలపెట్టిన తెలంగాణ బందు ను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి బావాండ్ల పాండు కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కావాలని అడ్డుకుంటుందని ఆరోపించారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి సర్వే చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. దాని ఫలితంగా ప్రభుత్వం జారీ చేసిన జీవో రద్దు అయిందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు విషయంలో తెలంగాణలోని బిజెపి ప్రజా ప్రతినిధులు బాధ్యతగా వహించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో తల పట్టిన తెలంగాణ బందుకు సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందని అందులో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో విద్యా, వ్యాపార, వాణిజ్య, రవాణా రంగాలు మూసి వేసి బందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు దేశిరాం నాయక్, వాడపల్లి రమేష్, గోవర్ధనా, పల్లా బిక్షం, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ బంద్ కు పల్లె .పట్నం .ఊరు. వాడ. కదలి రావాలని బిఆర్ఎస్. మిర్యాలగూడ పిలుపునిచ్చింది.



**నమస్తే హైదరాబాద్ :** బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు జరిగిన అన్యాయానికి నిరసనగా రేపు బీసీ జేఏసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందుకు పూర్తి మద్దతు ఇస్తామని మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బీసీ ముఖ్య నేతలురేపు 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ బందులో పల్లె పట్నం బందు జరగాలని ఈ బందులో ఊరు వాడ కదలాలని మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు అన్నారు బీసీ రిజర్వేషన్లు సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో,అన్నబిమోజు నాగార్జున చారి,మట్టపల్లి సైదులు, చిర్ర మల్లయ్య, బాల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ , ఎండి షోయబ్, రఫీ, నాగార్జున సైదాచారి, ,అంజన్ రాజు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ పత్య నాయక్ కు పరామర్శించిన... రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ..



**నమస్తే హైదరాబాద్ :** వెల్దండ మండలం.ఘన్ గట్టు తాండకి చెందిన మాజీ సర్పంచ్ పత్య నాయక్,చేర్కూర్ గ్రామానికి చెందిన శ్రీను నిన్న ప్రమాదవాషత్తు ద్విచక్ర వాహనం పై నుండి క్రింద పడ్డారు. మండల పరిధిలోని యేన్నం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాస్పిటల్ కు విచ్చేసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైద్యులకు మెరుగైన వైద్యం అందిచాలని సూచించారు.. తదనంతరం వారి కుటుంబాలకు ఖర్చుల నిమిత్తం 10,000/- రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,మాజీ ఎంపీటీసీ నిరంజన్,బచ్చలకూర శ్రీను,మైసయ్య, సత్యం,గొడుగు యాదయ్య,కొండల్ యాదవ్,వెంకటయ్య,ఆలీ,ఆనంద్,గాండ్ల జంగయ్య,చర్కా కొండల్,రామచంద్రయ్య,బర్కం గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



**ఒత్తిడి లేకుండా పని చేయాలి, టీం వర్క్ తోనే సక్సెస్.**

**జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్.**

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండలం కేంద్రంలో గల అనంతగిరి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపీఎస్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. మరియు పోలీస్ స్టేషన్ డైరీ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదు అవుతున్న నేరాలు, ఫిర్యాదుల, తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు, మొదలగు అంశాలను పరిశీలించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ సీట్స్, పెండింగ్ కేసు ఫైల్స్, కోర్టు డ్యూటీ విధులను, రిసెప్షన్ విధులు, బ్లూ కోట్ విధులు, పెట్రో కార్ విధులు, కేసుల అంతర్జాల నమోదు, సిహెచ్ఓ విధులు, పోలీసు పని విభాగాలు, అమలవుతున్న పని విభాగాలను పరిశీలించారు. అనంతరం శాంతినగర్ గ్రామానికి వెళ్లే రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ ను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేసేలా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని స్థానిక ఎస్సై నవీన్ కుమార్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు విధులు, ఫంక్షనల్, వర్టికల్ విభాగాలను సమర్థవంతంగా నిర్వర్తించడం వల్ల పోలీస్ సేవలు వేగంగా ప్రజలకు అందుతాయి అని అన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించి ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట స్థానిక ఎస్సై నవీన్ కుమార్, స్టేషన్ పోలీస్ సిబ్బంది, ఉన్నారు.

# ధరలు పేలుతున్నాయ్!



**నమస్తే హైదరాబాద్ :** దీపావళి సమీపిస్తుండడంతో జిల్లాలో బాణసంచా విక్రయాలు ఊపందుకున్నాయి. హెూల్‌సేల్, రిటైల్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అయితే, వ్యాపారులు జీఎస్టీని సాకుగా చూపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో టపాసుల ధరలు పేలుతున్నాయి. సామాన్యులకు అందనంత స్థాయిలో తారాజువ్వాల్లా దూసుకుపోతున్నాయి. రూ.2వేలు తీసుకువెళ్లితే తప్ప సామగ్రి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. గత ఏడాది లక్ష్మీబాంబుల కట్ట(10) రూ.200 ఉండగా ఈ ఏడాది రూ.600 పలుకుతోంది. బ్రాండెడ్ క్రాకర్లు విక్రయించడం లేదు. తక్కువ నాణ్యతకు చెందిన రకాలను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కొక్క బాక్సు రూ.400 వరకు పలుకుతోంది. వాస్తవానికి బాణసంచా విక్రయాలకు సంబంధించి లైసెన్స్ నంబర్, టిన్ నంబర్‌తో ఉన్న రశీదుపై బిల్లులు ఇవ్వాలి. కానీ, తెల్ల కాగితంపై బిల్లు రాసి కొనుగోలుదారులకు ఇస్తున్నారు. లైసెన్స్ దుకాణాల ద్వారా రూ.50 కోట్ల వరకూ అమ్మకాలు సాగుతాయి. ఈ లెక్కన ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దృష్టిసారించాల్సిన అవసరముంది.

జిల్లాలో ముగ్గురికి మాత్రమే బాణసంచా విక్రయాలకు శాశ్వత లైసెన్స్ ఉంది. వీరు తప్ప ఎవరూ అమ్మకాలు సాగించేందుకు వీలులేదు. కానీ, తాత్కాలిక షాపుల పేరిట అధికారులు అనుమతులు మంజూరు చేస్తున్నారు. ఇప్పటికే వందలాది షాపులకు అనుమతులు ఇవ్వడంతో వారు ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధపడుతున్నారు. వీరు రెండు రోజుల పాటు మందుగుండు విక్రయించుకోవచ్చు. అయితే, జనావాసాల మధ్య, జాతీయ రహదారుల చెంతనే తాత్కాలిక షాపులు ఏర్పాటు చేస్తుండడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. విజయనగరం కేఎల్‌పురంలో షాపులను దూరంగా ఉంచాలని స్థానికులు కోరినా ఫలితం లేకపోయింది. 26వ నంబరు జాతీయ రహదారికి ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇది కూడా ఇబ్బందికరమే.

– బాణసంచా తయారీ, విక్రయ కేంద్రాల వద్ద అసలు నిబంధనలు పాటించడం లేదన్న విమర్శ ఉంది. తయారీ కేంద్రాలు బలంగా ఉండాలి. మంటలు చెలరేగితే ఆర్పేలా సంబంధిత పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలి. 25 వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఒక సంపు నిర్మించుకోవాలి. డీజిల్, ఇంజన్, కార్బన్‌డయాక్సైడ్ గ్యాస్ సిలిండర్లు, పొడి ఇసుకను బకెట్లలో నింపి ఉంచాలి. 15 కిలోలకు మించి మందుగుండు సామగ్రి, నలుగురుకు మించి కూలీలు ఉండకూడదు. అయితే ఇవెక్కడ తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాల వద్ద కనిపించడం లేదు.

12 మంది వ్యాపారులపై కేసులు

బాణసంచా విక్రయాలకు సంబంధించి కలెక్టర్ రామసుందర్‌రెడ్డి ఇటీవల కీలక ఆదేశాలు జారీచేశారు. నిబంధనలకు విరుద్ధంగా షాపులను ఏర్పాటుచేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో విజయనగరం తహసీల్దార్ కూర్మనాథ్ బాణసంచా తయారీ, విక్రయ కేంద్రాలను బుధవారం తనిఖీ చేశారు. ఇక్కడ పనిచేసే కార్మికులకు వ్యాపారులు బీమా విధిగా కట్టాలి. కానీ, ఈ నిబంధన పాటించని 12 మంది వ్యాపారులపై అధికారులు కేసులు నమోదు చేశారు.

నిబంధనలు పాటించాల్సిందే

జిల్లాలో బాణసంచా విక్రయాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడితే వ్యాపారులపై చర్యలు తప్పవు. కచ్చితంగా ధరలకు అనుగుణంగానే విక్రయించాలి. తప్పకుండా రశీదులు ఇవ్వాలి. తయారీ, విక్రయ కేంద్రాల వద్ద నిబంధనలు పాటించాలి.

# వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా తర్లుపాడు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు , పాల్గొన్నారు.కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు...

# ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

## తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి జి. సాయిబాబా.

**నమస్తే హైదరాబాద్ :** శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ డివిజన్ నలుమూలల నుండి కోదాడ వరకు ఎలక్ట్రిసిటీ కార్మికులు ఐదు కిలోమీటర్ల కాలినడకతో తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ హుజూర్నగర్ డివిజన్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదంతో భారీ ఎత్తున ర్యాలీతో ఉవ్వెత్తున ఎర్ర చొక్కా, కాకి పాయింట్ డ్రెస్ ధరించి, తెలంగాణ రాష్ట్ర 1104 ఎలక్ట్రిసిటీ కార్మిక సంఘం యూనియన్ వర్ధిల్లాలి అంటూ, సత్యమేవ జయతి సమస్త అధినేత, నిత్యం కార్మికుల సమస్యల కోసం పోరాడే పోరాటయోధుడు, ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యలను తన సమస్యలను స్వీకరించి నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యల పరిష్కారానికి తాను ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, సామాన్య ప్రజానీకాన్ని, ఎలక్ట్రిసిటీ కార్మికులకు నేనున్నానంటూ వారికి భరోసా ఇస్తూన్నా మన ప్రియ మిత్రుడు నాదెళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఊరేగింపుతో వచ్చి తన నివాస గృహములో హుజూర్నగర్ డివిజన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ 1104 కార్మికుల యూనియన్ సర్వసభ్య యూనియన్సమావేశం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి. సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడే ఏకైక యూనియన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అని తెలంగాణ రాష్ట్ర రథసారథి రాష్ట్ర కార్యదర్శి జి. సాయిబాబా మరోసారి గుర్తు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా, రాష్ట్ర 1104 యూనియన్ లో వివిధ హెూదాలలో ఉన్న మహా అతిరథులు పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ముందుండి అనేక ఉద్యమాలు నిర్వహించి పరిష్కరించేందుకు విజయం సాధించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ. వెంకటకృష్ణ, కే. వేణు, జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, నాదేళ్ల బాలకృష్ణ, యాదగిరి నాయుడు, జి.



నర్సింహారెడ్డి, వీరేపల్లి మధుసూదన్ రావు, కే. వెంకటేశ్వర్లు, ఎన్. వెంకటయ్య, వి. సోమయ్య, సిహెచ్ రవిబాబు, కే. శిరీష, వెంకటనారాయణ, ఎన్. దయాకర్ రెడ్డి, వెంకన్న, యూనియన్ లో ఉన్న మహిళా సోదరీ సోదరీమణులు, కార్మిక సోదరులు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవలస-కిరండూల్ మధ్య అదనంగా మరో రైల్వే ట్రాక్ నిర్మాణం

**మొత్తం సుమారు 446 కిలోమీటర్లు**

**ఇప్పటివరకూ సుమారు 300 కి.మీ. మేరపనులు పూర్తి**

**2028 నాటికి పూర్తయ్యే అవకాశం**

**నమస్తే హైదరాబాద్ :** వాల్తేరు రైల్వే డివిజన్‌కు అత్యధిక ఆదాయం సమకూర్చేది కొత్తవలస–కిరండూల్ (కేకే) లైన్. బచేలిలోని గనుల నుంచి ఐరన్‌ఓర్‌ను ఈ మార్గంలోనే విశాఖపట్నం తీసుకువస్తారు. ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు పంపిస్తారు. ఈ మార్గం కొండలు, గుట్టలు, వాగులు మీదుగా సాగుతుంది. వర్షాలు కురిస్తే రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. కొండల పైనుంచి బండరాళ్లు పడుతుంటాయి. వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాల్సి వస్తుంది. ఒకే మార్గం ఉండడం వల్ల పరిశ్రమలకు ఐరన్‌ఓర్ సకాలంలో అందడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ కేకే లైన్‌ను డబ్లింగ్ చేయాలని (మరో మార్గం అదనంగా) నిర్ణయించారు. సుమారు 446 కి.మీ. పొడవున కొత్త మార్గం వేయాల్సి ఉంది. కొండలను తవ్వి గుహలు, నదులపై వంతెనలు నిర్మించాల్సి వస్తోంది. ఇప్పటివరకూ సుమారు 300 కి.మీ. మేర పనులు పూర్తయ్యాయి. మొత్తం పనులు 2026 మార్చి నాటికి పూర్తి కావలసి ఉండగా, ఇంకో రెండేళ్లు అదనపు సమయం పట్టే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం. ఇటీవల తరచూ వర్షాలు కురుస్తుండడంతో పనులు ఆగిపోతున్నాయని చెబుతున్నారు.

ఈ సెక్షన్‌లో ఆరు బ్లాకులు ఇంకా నిర్మించాల్సి ఉంది. రెండు స్టేషన్ల మధ్య దూరాన్ని ఒక బ్లాకుగా వ్యవహరిస్తారు. అంటే 12 స్టేషన్ల మధ్య అదనపు ట్రాక్ పనులు పూర్తి కావాల్సి ఉంది. వీటిలో రెండు బ్లాకులు చాలా క్లిష్టమైనవి. టన్నెళ్లు వేయాల్సి ఉంది. ఈ పనులు 2027–28 నాటికి అయ్యే అవకాశం ఉంది. బచేలి–కిరండోల్–కొరాపుట్ మధ్య నాలుగు బ్లాకుల పనులు మిగిలి ఉన్నాయి. వాటిలో ఒక బ్లాక్ ఈ ఏడాది చివరికి పూర్తి కానుంది. మిగిలినవి వచ్చే ఏడాది పూర్తిచేయడానికి యత్నిస్తున్నారు.

ఆరు నెలల్లోనే 48 మిలియన్ టన్నుల రవాణా

లలిత్ బొహ్రా, డీఆర్ఎం, వాల్తేరు కేకే లైన్ వాల్తేరు డివిజన్‌కు గుండెకాయ లాంటిది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గత ఏడాది కంటే 21 శాతం



సరకు రవాణా పెరిగింది. తొలి ఆరు నెలల్లో 48 మిలియన్ టన్నుల సరకు రవాణా చేశాం. ఎన్ఎండీసీకి ర్యాకుల కొరత రాకూడదని ఇటు నుంచి ఎటువంటి సరకు లేకపోయినా ఖాళీ ర్యాకులను పంపుతున్నాం.దీపావళిని పురస్కరించుకుని సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి దర్శన వేళల్లో స్వల్ప మార్పులు ఉంటాయని ఈఓ వేంద్ర త్రినాథరావు ప్రకటించారు. ఈనెల 20వ తేదీన నరక చతుర్దశి సందర్భంగా రాత్రి ఏడు గంటల వరకూ, అదే విధంగా 21న దీపావళి పండుగ కారణంగా సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామివారి దర్శనాలు లభిస్తాయన్నారు. ఆ రెండు రోజులు రాత్రి ఆరాధన సేవా టికెట్ల విక్రయాలు ఉండవని పేర్కొన్నారు. ఈనెల 22న నృసింహస్వామి ఆవిర్భావ నక్షత్రం స్వాతిని పురస్కరించుకుని ఆలయంలో స్వాతి నక్షత్ర హవనం జరగనున్నందున ఉదయం జరగాల్సిన ఆర్జిత సహస్ర నామార్చన, గరుడ సేవలను రద్దు చేస్తున్నట్టు వెల్లడించారు. ఆర్జిత నిత్యకల్యాణం యథావిధిగా జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈనెల 23 నుంచి 27 వరకు మహామునుల తిరునక్షత్ర పూజలను పురస్కరించుకుని సహస్ర తులసీ దళార్చన, గరుడసేవ, నిత్యకల్యాణం, స్వర్ణ పుష్పార్చన వంటి ఆర్జిత సేవలన్నింటినీ రద్దు చేశామన్నారు. ఈ మార్పులను భక్తులు గమనించాలని ఈఓ కోరారు.

# బాణసంచా దుకాణాల ఏర్పాటులో ఇష్టారాజ్యం

**దుకాణానికి దుకాణానికి మధ్య పది అడుగులు దూరం ఉండాలని నిబంధన**

**మూడు అడుగులు మాత్రమే విడిచిపెట్టిన వైనం**

**వ్యాపారుల పేరుతో చక్రం తిప్పుతున్న దళారులు**


**ఇప్పటికీ అనుమతివ్వని పోలీస్ శాఖ**

**చోద్యం చూస్తున్న అగ్నిమాపక, టౌన్‌ప్లానింగ్ అధికారులు**



**నమస్తే హైదరాబాద్ :** బాణసంచా దుకాణాల ఏర్పాటులో వ్యాపారులు నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. పోలీస్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండానే ఏయూ, అల్వార్‌దాస్ మైదానాల్లో దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. పొరపాటున ప్రమాదం జరిగితే ఆస్తి, ప్రాణనష్టాలు జరగకుండా రెండు దుకాణాల మధ్య కనీసం పది అడుగుల దూరం ఉండాలని నగర పోలీసు కమిషనర్ విడుదల చేసిన ఆదేశాల్లో ఉంది. వీటిని పట్టించుకోకుండా మూడు అడుగుల దూరం మాత్రేమ ఖాళీ ఉంచి దుకాణాలు ఏర్పాటుచేశారు. పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించి దుకాణాలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే ఎడం పాటించకుండా ఏర్పాటుచేసిన దుకాణాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీపావళి పండగ వస్తే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం, ఎంవీపీకాలనీలోని ఏఎస్ రాజా కళాశాల మైదానం, తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున బాణసంచా దుకాణాలు ఏర్పాటుచేస్తారు. దీపావళికి రెండు రోజులు ముందుగా బాణసంచా విక్రయాలు ప్రారంభిస్తారు. అయితే గతంలో బాణసంచా దుకాణాల ఏర్పాటు విషయంలో వ్యాపారులు కాకుండా వైసీపీ నేతలు 'ఫైర్ మర్చంట్స్ అసోసియేషన్' పేరుతో గంపగుత్తగా బినామీ పేర్లతో అనుమతులు తెచ్చుకున్నారు. ఏయూ, ఏఎస్ రాజా కళాశాల మైదానాల్లో వారే దుకాణాలు ఏర్పాటుచేసి వ్యాపారులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఈ ఏడాది దీపావళికి బాణసంచా దుకాణాల కోసం వ్యాపారులు కాకుండా కూటమి ప్రజా ప్రతినిధి అనుచరులు ఇద్దరు రంగంలోకి దిగారు. గతంలో వైసీపీ నేతల మాదిరిగానే అసోసియేషన్ పేరుతో ఏయూ, ఏఎస్ రాజా మైదానాల్లో దుకాణాల ఏర్పాటుకు బినామీ పేర్లతో దరఖాస్తులు చేశారు. వాటిని జీవీఎంసీ, ప్రాంతీయ అగ్నిమాపక శాఖ, ఈపీడీసీఎల్ అధికారులు పరిశీలించి నిబంధనలు పాటించినట్టు నిర్ధారించుకుని అనుమతులు జారీచేయాల్సి ఉంది. అన్ని శాఖల నుంచి ఎన్‌వోసీలు తీసుకుని దరఖాస్తుకు జతచేసి పోలీస్ శాఖకు అందజేస్తే, వారు పరిశీలించి అనుమతులు జారీచేస్తారు. ఈ ఏడాది ఏయూ ఇంజనీరింగ్, ఏఎస్ రాజా మైదానాల్లో దుకాణాల ఏర్పాటుకు జీవీఎంసీ, అగ్నిమాపక శాఖ, ఈపీడీసీఎల్, పోలీస్ శాఖల నుంచి అనుమతులు జారీకాకుండానే కూటమి ప్రజాప్రతినిధి అనుచరులు దుకాణాల ఏర్పాటు పనులు పూర్తిచేశారు. ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో 126, ఏఎస్ రాజా కళాశాల మైదానంలో 36 దుకాణాలు ఏర్పాటుచేసి ఒక్కోటి రూ.1.2 లక్షలకు వ్యాపారులకు విక్రయించేయడం విశేషం. కొమ్మాదిలో కూడా ఇదే మాదిరి అనుమతులు లేకుండా దుకాణాలు ఏర్పాటుచేస్తే జోన్–2 టౌన్‌ప్లానింగ్, పోలీస్ అధికారులు వాటిని శుక్రవారం తొలగించారు. కానీ నగరంలో అధికారులు చోద్యం చూస్తుండడం గమనార్హం. అనుమతులు వస్తాయనే ధీమాతో ఒకవేళ ఎవరైనా దుకాణాలు ఏర్పాటుచేసినా అగ్నిమాపక శాఖ అధికారులు వాటిని పరిశీలించి అభ్యంతరాలు ఉంటే వెంటనే సరిచేసేలా ఆదేశించాలి. దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేని విధంగా జాగ్రత్తలు పాటించడంతోపాటు ఏదైనా జరిగితే సకాలంలో మంటలను అదుపుచేయగలిగే పరిస్థితి ఉండేలా చూడాలి. కానీ మూడు అడుగులు దూరంలోనే దుకాణాలు ఏర్పాటుచేస్తుంటే అగ్నిమాపకశాఖ అధికారులు పట్టించుకోకపోవడం ఆ శాఖ పనితీరుకు అద్దంపడుతోంది. పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే దుకాణాలన్నింటికీ క్షణాల్లో మంటలు వ్యాపించే అవకాశం ఉంది. చుట్టుపక్కల ప్రాంతాల్లోని నివాసాలు, భవనాలకు సైతం ముప్పు పొంచి ఉంటుందనే విషయాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని పలువురు హెచ్చరిస్తున్నారు.

# సినిమా



## ఇంత మంచోడివి ఏంటయ్యా.. నడవలేని స్థితిలో చైల్డ్ ఆర్టిస్టు..

దక్షిణాది సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాఘవ లారెన్స్. కొరియోగ్రాఫర్, దర్శకుడిగా, హీరోగా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకప్పుడు చిరంజీవి నటించిన ముఠామేస్త్రి సినిమాలోని టైటిల్ సాంగ్ లో గ్రూప్ డ్యాన్సర్లలో ఒకడిగా కనిపించిన లారెన్స్.. ఇప్పుడు ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా లారెన్స్ దర్శకత్వం వహించిన కాంచన్ సిరీస్ చిత్రాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న లారెన్స్.. అటు సామాజిక సేవ కార్యక్రమాలు చేయడంలో ముందుంటారు. సినిమాల ద్వారా వచ్చిన ఆదాయం నుంచి భారీ మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తుంటారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న ఎంతో మందికి అండగా నిలిచారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సాయం చేస్తుంటారు. అలాగే ఎంతో మంది విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇస్తూ చదువు కొనసాగించేందుకు తోడ్పడుతున్నారు. తాజాగా నడవలేని స్థితిలో ఉన్న ఒకప్పటి చైల్డ్ ఆర్టిస్టుకు అండగా నిలబడ్డాడు.చిన్న వయసులోనే సినీరంగంలోకి అడుగుపెట్టాడు. ఎన్నో సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించాడు. మాస్ మహారాజా రవితేజ నటించిన విక్రమార్కుడు సినిమాతో ఒక్కసారిగా ఫేమస్ అయ్యాడు. అతడి పేరు రవి రాథోడ్. తెలుగులో అనేక చిత్రాల్లో బాలనటుడిగా కనిపించారు. విక్రమార్కుడు సినిమాలో రవితేజ, రవి రాథోడ్ మధ్య వచ్చే సీన్స్ నవ్వులు పూయిస్తాయి. చిన్నప్పుడు రవి రాథోడ్ తల్లిదండ్రులు మరణించడంతో లారెన్స్ దత్తత తీసుకుని.. మంచి స్కూల్లో చదివించాడు. కానీ చదువు అబ్బలేదు. దీంతో లారెన్స్ కు తెలియకుండా స్కూల్ మానేశాడు. ఆ తర్వాత చిన్న చిన్న పనులు చేసుకుంటూ మద్యానికి బానిసయ్యాడు. ఒక్క రోజు మద్యం తాగకపోతే బతకలేను అనే స్టేజీకి చేరిపోయాడు. దీంతో అతడికి అనారోగ్య సమస్యలు వచ్చాయి. కిడ్నీలో రాళ్లు చేరి సరిగ్గా నడవలేని స్థితికి చేరుకున్నాడు. ఇటీవల రవి రాథోడ్ పరిస్థితి తెలుసుకున్న లారెన్స్.. ఒక్కసారి కలవమని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఎట్టకేలకు చెన్నై వెళ్లి లారెన్స్ ను కలిశాడు రవి రాథోడ్.రవి మద్యం అలవాట్లు తెలిసి అతడిపై కోప్పడ్డాడు. లారెన్స్ కోసం ఎప్పటికీ మందు ముట్టనని మాటిచ్చాడు. ఆయన ఇచ్చిన డబ్బుతో తనకంటూ ఒక ఫోన్ కొనుక్కోని ఇప్పుడు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నాడు. ఇటీవల లారెన్స్ తో దిగిన ఫోటోనూ రవి రాథోడ్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో రాఘవ లారెన్స్ మంచి మనసుపై జనాలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం రవి రాథోడ్ ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రి చికిత్స విషయాలను లారెన్స్ దగ్గరుండి చూసుకుంటున్నట్లు తెలుస్తోంది.





## అల్లం చేసే ఈ 6 అద్భుతాల గురించి తెలుసా..? తప్పక తెలుసుకోండి..

మనం వంటకాల్లో రుచి కోసం ఉపయోగించే అల్లం.. కేవలం సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు.. అద్భుతమైన ఔషధ గుణాలున్న సహజ నివారణి. ఇందులో ఉండే ముఖ్యమైన యాంటిఆక్సిడెంట్స్, ముఖ్యంగా జింజెరాల్స్, మన శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అల్లం అందించే 6 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి:నోటి ఆరోగ్యం, ఫ్రెష్ శ్వాస

అల్లంలో ఉండే జింజెరాల్స్ నోటిలోని హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటాయి. ఈ బ్యాక్టీరియాయే చిగుళ్ల ఇన్ఫెక్షన్లు, పీరియాంటల్ వ్యాధులకు కారణం. అల్లం తినడం వల్ల దుర్వాసన తొలగిపోయి, మీ శ్వాస తాజాగా మారుతుంది.

రోగనిరోధక శక్తికి బూస్ట్

అల్లంలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు, ప్రత్యేకించి జింజెరాల్స్, బ్యాక్టీరియా, ఫంగస్‌తో పోరాడే శక్తిని కలిగి ఉంటాయి. దీని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అందుకే జలుబు, ఫ్లూ వంటి సమస్యలకు ఇది సమర్థవంతమైన నివారణగా పనిచేస్తుంది.కండరాల నొప్పికి ఉపశమనం

వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పిని తగ్గించడంలో అల్లం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పచ్చి అల్లం తినడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది., దీని ఫలితంగా కండరాల నొప్పి మరియు అలసట నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది.

జీర్ణశక్తి మెరుగు

పచ్చి అల్లం తినడం జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరచి, అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం అందిస్తుంది.


గుండెకు రక్షణ

అధ్యయనాల ప్రకారం.. అల్లం రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీని ద్వారా అల్లం మన గుండె ఆరోగ్యం మెరుగవడానికి చాలా బాగా తోడ్పడుతుంది.

పీరియడ్స్ నొప్పి నివారణ

పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి నుండి ఉపశమనం పొందడంలో అల్లం చాలా అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే జింజెరాల్ అనే సమ్మేళనం ఈ అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఆ సమయంలో నొప్పి నివారణ మాత్రలు వేసుకునే బదులు.. పచ్చి అల్లం నమలడం లేదా అల్లం టీ తాగడం వల్ల నొప్పి నుండి సహజంగా ఉపశమనం లభిస్తుంది. అందుకే, రోజువారీ ఆహారంలో అల్లాన్ని చేర్చుకోవడం ద్వారా ఈ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.





## కిడ్నీలు రాళ్లు మళ్లీ మళ్లీ వస్తున్నాయా..

మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం శరీరంలో ఆక్సలేట్స్ అధికం కావటం, అవి మూత్రంలోని కాల్షియంతో కలవడం వలన జరుగుతుంది. అందుకే, రాళ్ల సమస్య ఉన్నవారు ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.తప్పించాల్సిన ఐదు ఆహారాలు, పానీయాలు:

ఆక్సలేట్ అధికంగా ఉంటే: నేషనల్ కిడ్నీ ఫౌండేషన్ పరిశోధన ప్రకారం, పాలకూర, బీట్ రూట్, బాదం, స్విస్ చార్డ్ వంటి అధిక ఆక్సలేట్ ఉన్న పదార్థాల వాడకం పరిమితం చేయాలి. బదులుగా, తక్కువ ఆక్సలేట్ గల దోసకాయ, పుచ్చకాయ, అరటి పండ్లు, క్యాలీఫ్లవర్ వంటి పండ్లు, కూరగాయలు తినవచ్చు.

అధిక ఉప్పు: అధిక సోడియం తీసుకోవడం వలన మూత్రంలో కాల్షియం పెరుగుతుంది. అది రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది. కాబట్టి ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్యాక్ చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్ పూర్తిగా నివారించాలి. వంట చేసేటప్పుడు ఉప్పు బదులుగా నిమ్మరసం, మూలికలు, మసాలాలు వాడవచ్చుచక్కెర పానీయాలు: అధిక చక్కెర, ముఖ్యంగా ఫాస్ఫోరిక్ ఆమ్లం ఉన్న కూల్ డ్రింక్స్ మూత్రపిండాలకు హాని కలిగిస్తాయి. చక్కెర కాల్షియంను మూత్రంలోకి ఎక్కువగా పంపుతుంది. ఆర్టిఫిషియల్ స్వీట్నర్స్ ఉన్న పండ్ల రసాలు, ఎనర్జీ డ్రింక్స్, ముఖ్యంగా కోలా లాంటి పానీయాలు తాగకూడదు. ఇంట్లో తయారుచేసిన తాజా పండ్ల జ్యూస్ తాగడం, ఎక్కువ మంచినీరు తీసుకోవడం ఉత్తమం.

రెడ్ మీట్: మాంసంలో, ముఖ్యంగా రెడ్ మీట్, ఆర్గాన్ మీట్, షెల్ ఫిష్‌లలో ప్యూరిన్‌లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెంచి, రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతాయి. వీటికి బదులుగా కాయధాన్యాలు, బీన్స్, శనగలు వంటి లీన్ ప్రోటీన్లు, మితమైన చికెన్, చేపలు తీసుకోవడం మేలు.

విటమిన్ సి సప్లిమెంట్లు: మాయో క్లినిక్ అధ్యయనం ప్రకారం, అధిక మోతాదులో విటమిన్ సి సప్లిమెంట్లు వాడటం వలన కొంతమందిలో రాళ్లు ఏర్పడవచ్చు. అందుకే విటమిన్ సి సప్లిమెంట్లు అధికంగా తీసుకోకూడదు. నారింజ, స్ట్రాబెర్రీలు వంటి పండ్లు, కూరగాయల ద్వారా సహజంగా విటమిన్ సి పొందవచ్చు.

## 5 మ్యాచ్‌ల్లో 4 సెంచరీలు.. కట్‌చేస్తే.. జట్టులోకి డేంజరస్ ప్లేయర్..!

భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు సిద్ధం కావడానికి టీమిండియా మైదానంలో అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఇంతలో ఆతిథ్య జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. ఐదు మ్యాచ్‌లలో నాలుగు సెంచరీలు చేసిన బ్యాట్స్‌మన్ అతని స్థానంలోకి వచ్చాడు. ఈ ఆటగాడు ప్రస్తుతం సగటున 100 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. దీంతో ఊహించని విధంగా లాభం పొందాడు.జట్టులో చోటు దక్కించుకున్న మార్నస్ లాబుస్చాగ్నే..

భారత్‌తో వన్డే సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ జట్టు నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో వెటరన్ బ్యాట్స్ మన్ మార్నస్ లాబుస్చాగ్నే వచ్చాడు. గత వారం వెస్ట్రన్ ఆస్ట్రేలియా తొలి షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ సందర్భంగా గ్రీన్ స్వల్ప గాయానికి గురయ్యాడు. క్రికెట్ ఆస్ట్రేలియా గ్రీన్ గాయాన్ని ధృవీకరించింది. ముందు జాగ్రత్త చర్యగా ఆటగాడిని జట్టు నుంచి తొలగించామని, అక్టోబర్ 28న దక్షిణ ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే తదుపరి షీల్డ్ మ్యాచ్‌కు సకాలంలో తిరిగి వస్తాడని భావిస్తున్నారు. లాబుస్చాగ్నే పునరాగమనం ఆస్ట్రేలియా బ్యాటింగ్‌ను మరింత బలోపేతం చేసింది. అతను ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. మార్నస్ లాబుషాగ్నే అద్భుతమైన ఫామ్‌లో..

కామెరాన్ గ్రీన్ తొలగింపు తర్వాత, మార్నస్ లాబుస్చాగ్నే వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ తర్వాత ఈ కుడిచేతి వాటం బౌలర్ అడిలైడ్ నుంచి విమానంలో వెళ్లి మొదటి వన్డేకు ముందు పెర్త్‌లో జట్టులో చేరతాడు. లాబుస్చాగ్నేకి ఈ పునరాగమనం సరైన సమయంలో వచ్చింది. 30 ఏళ్ల ఈ వ్యక్తి తన చివరి 12 ఇన్నింగ్స్‌లలో కేవలం 241 పరుగులు మాత్రమే చేసి పేలవమైన పరుగుల తర్వాత ఈ సంవత్సరం ప్రారంభంలో జట్టు నుంచి తొలగించబడ్డాడు. కానీ, అతని ఇటీవలి దేశీయ ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.

వన్డే కప్‌లో క్వీన్స్‌ల్యాండ్ తరపున ఆడుతున్న లాబుస్చాగ్నే మూడు ఇన్నింగ్స్‌లలో 79 సగటుతో 237 పరుగులు చేశాడు. వాటిలో రెండు సెంచరీలు ఉన్నాయి. ఆ తర్వాత




అతను షెఫీల్డ్ షీల్డ్‌లో రెండుసార్లు బ్యాటింగ్ చేసి 160, 159 పరుగులు చేశాడు.

మాజీ ఆటగాడిని ప్రశంసించిన లాబుస్చాగ్నే..

మార్నస్ లాబుస్చాగ్నే దేశీయ క్రికెట్‌లోకి తిరిగి రావడం అతన్ని యాషెస్ పునరాగమనం అంచున ఉంచింది. అతని పునరాగమనం వెనుక ఉన్న శక్తి మరెవరో కాదు. మాజీ భారత ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్. ఆస్ట్రేలియన్ స్టార్ షెఫీల్డ్ షీల్డ్‌లో సౌత్ ఆస్ట్రేలియాపై 197 బంతుల్లో 159 పరుగులు చేశాడు. ఇది ఐదు మ్యాచ్‌లలో అతని నాల్గవ సెంచరీ. టెస్ట్ క్రికెట్‌లో రెండేళ్ల కష్టతరమైన అనుభవం తర్వాత, అతను నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. 44.25 స్లో స్ట్రైక్ రేట్‌తో స్కోర్ చేశాడు. యాషెస్ ముందు లాబుస్చాగ్నే ఇప్పుడు ఉత్సాహంగా, నమ్మకంగా కనిపిస్తున్నాడు.

నివేదికల ప్రకారం, లాబుస్చాగ్ సెహ్వాగ్ బ్యాటింగ్ శైలిని అతను తిరిగి ఫామ్‌లోకి రావడానికి ప్రేరణగా పేర్కొన్నాడు. సెహ్వాగ్ విధానం బంతిని నిర్భయంగా ఆడటం అని అతను చెప్పాడు. ఇది నాకు ఒక ముఖ్యమైన అంశం. నా టెక్నిక్ గురించి నేను చాలా స్పష్టంగా, నమ్మకంగా ఉండాలని కోరుకుంటున్నాను. బంతిని చూడటం, దానిని కొట్టడం, నా ఆటను విశ్వసించడం గురించి మాత్రమే ఆలోచిస్తాను అని అతను తెలిపాడు. ఇంకా, లాబుస్చాగ్నే ఆఫ్-స్టంప్ వెలుపల తన బలహీనతను మెరుగుపరచుకోవడానికి కూడా పనిచేశాడు. ఇటీవలి సంవత్సరాలలో బౌలర్లు ఈ బలహీనతను ఉపయోగించుకున్నారని ఒప్పుకున్నాడు. కానీ, అతను ఇప్పుడు ఈ బలహీనతను అధిగమించాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..